# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 20 మే 2025 పేజీలు 8


## 5 లక్షల మందికి 'యువవికాసం'

- జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ
- నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం
- 3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని లక్ష్యం




-2 లో


# బౌరంపేట్ సర్వే నెం.166 రైతులకు....
# పట్టా పాసుబుక్కులు ఇవ్వండి

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో రైతులతో కలిసి ఆకుల సతీష్ ఫిర్యాదు..



- దుండిగల్ మండలం బౌరంపేట్ గ్రామ సర్వే నెం.166 భూమి రైతుల ఆవేదన..
- నిధులు, నీళ్లు, నియామకాలు, భూములు మాకేనని సాధించుకున్న తెలంగాణలో..
- రైతులకే అన్యాయం జరిగిందని బౌరంపేట్ సర్వే నెం.166 బాధితుల ఆవేదన..
- తెలంగాణ ఏర్పాటుతో తమ భూములు కోల్పోయామని కన్నీరు పెట్టుకున్న రైతులు..
- తెలంగాణ రాకముందు 2014 వరకు రైతులకు సర్వ హక్కులు ఉండగా..!
- 2015 తర్వాత రాష్ట్రం ఏర్పడిన వెంటనే రైతుల హక్కులు తొలగించడం బాధాకరం..

-2లో


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో డిఆర్వో హరిప్రియకి రైతుల ఫిర్యాదు..

కాకులను కొట్టి గద్దలకు పెట్టడం అంటే ఇదేనేమో.. ప్రత్యేక తెలంగాణ సాధనకై ఉద్యమం ఉద్దేశానికి..! తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నెలకొన్న పరిణామాలకు సంబంధం లేదని లావణ్య పట్టా భూముల రైతులు కన్నీరు పెట్టుకున్నారు.. మన నీళ్ళు, మన నిధులు, మన నియామకాలు, మన భూములు అన్న నినాదాన్ని మరిచి గత పదేళ్ళుగా పరిపాలన కొనసాగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. 2014 కంటె ముందు వరకు 70 ఏళ్ళగా పంటలు పండించుకున్న తమ భూములను, 2015 తర్వాత చిన్నాభిన్నం చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవరెవరికో తమ భూములు కట్టబెట్టిందని ప్రజావాణిలో అర్జిపెట్టుకున్నారు.. కనీసం మిగిలిన తమ భూములకు భూ భారతిలో చేర్చి, తమకు పట్టా పాసు బుక్కులు అందజేయాలని కలెక్టర్‌ను వేడుకుంటూ దరఖాస్తును అందజేశారు.. బీఆర్ఎస్ నేతల స్వ లాభం కోసం బౌరంపేట్ సర్వే నెం.166 భూములను ఇతరుకు కేటాయించి రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆరోపించారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 19:

# టిమ్స్ నిర్మాణ పనుల పురోగతిపై..
# కలెక్టర్ సమీక్షా సమావేశం..

### నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించిన కలెక్టర్ గౌతమ్..


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- అల్వాల్‌లోని టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్..
- పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరయ్యారు..
- సంబంధిత కాంట్రాక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్‌కి వివరించారు..
- 90 శాతం పనులు పూర్తి, మరో 2 నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయి..

-3 లో

# ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై శ్రద్ధ ఏదీ?

### అందాల పోటీలపైనే వారి దృష్టి :కేటీఆర్ విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్: అగ్నిప్రమాద నివారణ చర్యలపై నిర్లక్ష్యం వద్దని, భవిష్యత్తులో ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ గుల్జార్‌హౌజ్ చౌరస్తాలో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని సోమవారం మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, మహమూద్‌అలీ, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితర నేతలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాప సూచకంగా గుల్జార్‌హౌజ్‌లో వ్యాపారులు షాపులు మూసివేసి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అగ్ని ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృత్యువాతపడిన

-4 లో

# బౌరంపేట్ సర్వే నెం.166 రైతులకు.. పట్టా పాసుబుక్కులు ఇవ్వండి..



**ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భూభారతిలో లావణ్య పట్టా రైతుల పేర్లు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున, రైతులంతా ఆర్డిఓ ను కలిస్తే విచారణ జరిపి నిజమైన లావణ్య పట్టాదారు రైతుల పేర్లు నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డివోకి ఉత్తర్వులు ఇస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ చెప్పడం తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని బౌరంపేట్ 166 రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు..**

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తమకు తీరని అన్యాయం జరిగిందని, రైతుల నుండి భూములను లాక్కున్న ప్రభుత్వం..! 70 ఏళ్ళుగా పంటలు పండించి కాపాడుకున్న రైతులకి దక్కకుండా..! ఎవరెవరికో తమ భూములు, తమ కళ్ళముందే ధారాదత్తం చేస్తుంటే బాధపడటం తప్ప ఏమి చేయలేక పోయామని, బౌరంపేట్ గ్రామ సర్వే నెంబర్ 166 లావణ్య పట్టాభూముల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. తమ కళ్ళముందు బికారీలుగా ఉన్న కొందరు నేతలు, గత పదేళ్ళలో వేలకోట్లకు పడగలెత్తెడం, చూస్తున్నామని అన్నారు.. తమ భూములను కొందరికి కేటాయించగా, మరికొందరు రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని, కబ్జాచేశారని, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారని రైతులు ఆవేదన చెందారు.. ప్రస్తుతం దుండిగల్ మండలంలో లావణ్య పట్టా భూముల కబ్జాదారులకు ఉన్న స్వేచ్ఛ..! ఆ భూముల నిజమైన రైతులకు మాత్రం స్వేచ్ఛ లేకపోవడం బాధాకరం అంటూ ఆరోపించారు.. ధరణీ లోపాలతో తమకు పట్టా పాసు బుక్కులు ఇవ్వలేదని, కనీసం ఈ ప్రభుత్వం విచారణ జరిపి నిజమైన రైతులకు భూ భారతి ద్వారా పట్టా పాసు బుక్కులు ఇవ్వాలని వేడుకుంటున్నారు..

## ప్రజావాణిలో గోడును వెల్లబుచ్చిన.. 166 రైతులు..

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ గ్రామ శివారు సర్వే నెంబర్ 166 లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్‌లైన్‌లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా నిధులు మా నీళు మా భూములు మాకేనని పోరాడి సాధించుకున్న తెలంగాణలో తమకు అన్యాయం జరిగిందని అన్నారు.. తెలంగాణ వచ్చిన తర్వాతే బౌరంపేట్ సర్వే నెం.166 లావన్ పట్టాభూమి రైతులకు కాకుండా పోయిందని అన్నారు.. తెలంగాణ రాక ముందే 2014 వరకు రైతులకు హక్కులు ఉన్నప్పటికీ..! 2015 తర్వాత రైతుల హక్కులు తొలగించడం బాధాకరం అన్నారు.. నాడు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ, నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు.. గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగామని పేర్కొన్నారు.. కనీసం ధరణి రికార్డులోకి ఎక్కితే, లావణ్య పట్టా పాసు బుక్కుల వస్తే, రైతు బంధు, రైతు రుణాలు, కనీసం రైతు చనిపోతే రైతు భీమా వస్తుందన్న ఆశలు, అడియాశలు చేశారని రైతులు కంటతడి పెట్టుకున్నారు.. ఆఫీసుల చుట్టూ తిరిగి అధికారులను కలిసిన ప్రతిసారి వారం పది రోజుల్లో పని అయిపోతుందని చెప్పి, కాలయాపనతో తమకు అన్యాయం చేశారని అన్నారు..

## గ్రామ సదస్సుల్లోనూ పరిష్కారం లభించలేదు..

గతంలో అధికారులని కలిసిన రైతులకు గ్రామ రెవన్యూ సదస్సులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించ నున్నట్లు చెప్పారని వాపోయారు.. అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉందని, మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారని అన్నారు..ప్రస్తుతం ప్రభుత్వం మారడం, పథకాలు మారడం,తప్పుల తడక ధరణీని తీసేసి, భూ భారతి ఏర్పాటుతో అయినా రైతులకు ఏమేరకు ప్రయోజనం ఉంటుందో చూడాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ భూ భారతితో అయినాబౌరంపేట్ సర్వే నెం.166 రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామని అన్నారు..

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్, దుండిగల్ మున్సిపల్ బీజేపీ నాయకుడు పీసరి కృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు డి.ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావ్, శ్రీనివాస్ రెడ్డి, రాము, ఎన్ శ్రీపాల్ రెడ్డి, రైతులు వై.శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము, ఎం.జీతయ్య, బాలాగారి బలరాం,కొమ్ము వీరయ్య సిహెచ్ జీతయ్య, దుర్గేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# 5 లక్షల మందికి 'యువవికాసం'

- మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్ పెన్ పవర్:** నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కోసం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకం కింద తొలిఏడాది 5 లక్షల మందికి మంజూరుపత్రాలు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్లు చొప్పున ఖర్చుచేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసేందుకు సంక్షేమశాఖలు సిద్ధమయ్యాయి.

**క్షేత్రస్థాయి పరిశీలన..**

ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. యూనిట్ కేటగిరీలవారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.1–2 లక్షలు, రూ.2–4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.2–4 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. దాదాపు 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.

**అనర్హులకు అడ్డుకట్ట..**

దరఖాస్తుదారుల్లో అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందినవారు ఐదేళ్లపాటు మరోసారి రుణం పొందేందుకు అనర్హులవుతారు. సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో పరిశీలించి, సరైన ఖాతాలు ఇచ్చారా.. లేదా.. పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా ఆధారంగా యూనిట్ల ఖరారుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కుటుంబానికి ఒక్కరికే స్వయంఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# టిమ్స్ నిర్మాణ పనుల పురోగతిపై..

# కలెక్టర్ సమీక్షా సమావేశం..





- అల్వాల్‌లోని టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్..
- పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరయ్యారు..
- సంబంధిత కాంట్రాక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్‌కి వివరించారు..
- 90 శాతం పనులు పూర్తి, మరో 2 నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 19:**
టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పనుల్లో జాప్యం ఉండకూడదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు.. సోమవారం అల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు.. అసుపత్రి పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టర్ కలెక్టర్‌కి వివరించారు.. దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు నెలల్లో మిగిలిన నిర్మాణ పనులు పూర్తవుతాయని తెలిపారు.. కొన్ని చోట్ల రీడిజైన్ వలన అదనంగా నిధులు అవసరం అవుతున్నాయని కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీ శాఖ, ఎఎఐ, పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డునిర్మాణానికి ఎన్‌వోసి జారీ, నిర్మాణం కోసం విద్యుత్, నీటి కనెక్షన్ పొందినట్లు పేర్కొన్నారు.. కాలుష్య నియంత్రణ బోర్డు స్థాపనకు సమ్మతిని జారీ చేసిందని సంబంధిత అధికారులు కలెక్టర్‌కి వివరించారు. అదేవిధంగా ఈ ఆసుపత్రిలో టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీలు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు.. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏవిధంగా అందిస్తారని కలెక్టర్ ప్రశ్నించగా.. అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్ మెంట్, ఆపరేషన్ థియేటర్‌లు నిర్మించేందుకు అగ్రిమెంట్‌లో ఒప్పందం జరిగిందని అదేవిధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు.. పలు అంశాలకు అవసరమైన డిఎంఎ అనుమతుల విషయంలో, సంబంధిత అధికారులతో మాట్లాడుతానని కలెక్టర్ గౌతమ్ తెలిపారు.. ఆసుపత్రి పనులు పూర్తిచేసి ఇప్పటివరకు అప్పగిస్తారన్న కలెక్టర్ ప్రశ్నకు, డిసంబర్ 2025 నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ తెలిపారు.. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి ఈఈ వనజ,ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ ఉమాగౌరీ, అల్వాల్ తహసీల్దారు రాములు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి..

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో డిఈఓ యాదయ్యకు వినతిపత్రం..**



**ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిది పెన్ పవర్ మే 19:** మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ యాదయ్యకు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్ మాట్లాడుతూ..మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటూ పోస్టర్లు కరపత్రాలు ఫ్లెక్సీలు కొట్టించుకుని ప్రచారాలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ ప్రవేట్ పాఠశాల ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను ఇంటింటికి పంపిస్తూ అడ్మిషన్లు చేసుకుని వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలను తుంగలో తొక్కి ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలను ఇష్టానుసారం వ్యవహరిస్తూ వారి పాఠశాలలో పనిచేసే టీచర్లను కూలీలుగా మారుస్తున్నారు వారి పాఠశాలలను వ్యాపారంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటినుండే బుక్స్, టై, బెల్టు, షూ పేర్లతో విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి వేల రూపాయలు తీసుకుని డోర్ టు డోర్ అందిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా విద్యాశాఖ అధికారి స్పందించి వీటిపై అరికట్టేందుకు పత్రిక ప్రకటన ద్వారా ప్రకటన ఇచ్చి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై గుర్తింపు రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, జిల్లా నాయకులు.రాహుల్ పాల్గొన్నారు.

# నిలువ నీడ కల్పించండి

- **బ్యాంకు ల ఆధ్వర్యంలో షెడ్ వేయండి.**
- **పార్కింగ్ కల్పించండీ.**
- **పోలీసుల చలాన్లు తప్పించండి**



**ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి పెన్ పవర్ మే 19:** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో గల తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంకు, ఎస్ బీ ఐ ల అధికారులు బ్యాంక్ నియమాలకు విరుద్ధంగా నిల్చోవడానికి, వాహనాల పార్కింగ్ కు,కూర్చోవడానికి నీడ లేక, బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాండూర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ విషయమై సోమవారం తాండూర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేసారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ రెండు బ్యాంకులలో సుమారు 20 వేలకు పైగా ఖాతాదారులు ఉన్నారని అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఖాతాదారులు కలిగిన ఈ బ్యాంకులలో ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చల్లని నీరు మరియు బ్యాంకు ముందర ప్రజలు కూర్చోవడానికి వీలు కల్పిస్తూ అలాగే బయట కాని వెనుక కాని వాహనాలు నిలుపుకోవడానికి ఎండ పడకుండా మరియు వచ్చేది వర్షాకాలం కాబట్టి రైతులు రుణాల కోసం వస్తారు. గంటల తరబడి వేచి వుండాల్సి వస్తుంది. కావున ఒక షెడ్డు కానీ లేదా ఇప్పుడు తాత్కాలికంగా ఒక గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని అలాగే బ్యాంకు ముందర వాహనాలు నిలపడంతో పోలీసులు చలాన్లు వేస్తున్నారని ఈ చలాన్ల బాధ తప్పే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే బీసీ పాయింట్లు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయాలని తద్వారా వృద్ధులకు వికలాంగులకు గ్రామాలలోనే నగదు అందుబాటులో అందుతుందని అలాగే బ్యాంకు నియమ నిబంధనలు పాటించని బ్యాంకు మేనేజర్లపై కలెక్టర్కు, బ్యాంకు ఆర్ఎం కు సిఫార్సు చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున పత్రిక ప్రకటన ద్వారా కోరుతున్నాము.

## ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై శ్రద్ధ ఏదీ?

- మొదటి పేజి తరువాయి

ఘటన మనసును కలచివేసిందన్నారు. "అంబులెన్సులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, అగ్నిమాపక శకటంలో నీళ్లు ఉంటే ప్రాణనష్టం చాలావరకు తగ్గేది. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం పెడితే బాగుంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే హెూంశాఖ ఉంది.. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని బాధ్యతాయుతంగా రక్షణ చర్యలు పర్యవేక్షిస్తే బాగుండేది. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబసభ్యులను అత్తాపూర్‌లోని వారి నివాసంలో కేటీఆర్ కలిసి పరామర్శించారు. వారితో మాట్లాడి అగ్నిప్రమాద ఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. సహాయం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని కుటుంబసభ్యులు కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఫైర్ ఇంజిన్‌లో నీళ్లు, అంబులెన్సులో ఆక్సిజన్ లేవన్నారు.

## తృటిలో పోలీసు ఉద్యోగం కోల్పోయారా? హైడ్రాలో డ్రైవర్ ఉద్యోగం మీ కోసమే!... నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ!



**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా సంస్థలో డ్రైవర్ ఉద్యోగాల కోసం తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి యువకులు హైదరాబాద్ నగరానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 200 డ్రైవర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు హైడ్రా సంస్థ ఇటీవల ఒక ప్రకటన జారీ చేసింది. ఈ నేపథ్యంలో, సోమవారం నుంచి రెండు రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు సంస్థ ప్రకటించింది.

ఈ డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఒక ప్రత్యేక నిబంధన విధించారు. 2022-23 సంవత్సరానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో స్వల్ప తేడాతో అవకాశం కోల్పోయిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని హైడ్రా సంస్థ స్పష్టం చేసింది. రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసిన పరీక్ష ఫలితాల నివేదికను పరిశీలించి, అందులో పేర్లు ఉన్నవారి దరఖాస్తులనే హైడ్రా సిబ్బంది స్వీకరిస్తున్నారు.

దీంతో, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అర్హులైన యువకులు పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరానికి చేరుకుని, దరఖాస్తులు సమర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సోమవారం ఉదయం నుంచే దరఖాస్తు కేంద్రాల వద్ద అభ్యర్థులు బారులు తీరారు. ఈ ప్రక్రియ రెండు రోజుల పాటు కొనసాగనుంది. ఎంపికైన అభ్యర్థులు హైడ్రా సంస్థలో డ్రైవర్లుగా విధులు నిర్వర్తించనున్నారు.

# పెళ్లికి రెడీ అయిన విశాల్.. ఈ హీరోయిన్ గుర్తుందా..? వధువు ఈమెనేనని టాక్..!



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు విశాల్ పెళ్లి పీటలెక్కబోతున్నాడనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా నడుస్తోంది. విశాల్ 47 ఏళ్ల వయసులో మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెడుతున్నాడని సోషల్ మీడియాతో పాటు మీడియాలో కూడా వార్తలొచ్చాయి. వధువు మరెవరో కాదని.. సినీ ఇండస్ట్రీకే చెందిన సాయి ధన్సిక అని పుకార్లు షికారు చేస్తున్నాయి. విశాల్ సన్నిహితులు కూడా ఈ విషయాన్ని ధృవీకరించారని ఒక జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. త్వరలోనే విశాల్, సాయి ధన్సిక నిశ్చితార్థం జరగనుందని కూడా సదరు మీడియా సంస్థ చెప్పడం విశేషం. మీడియాతో ఇటీవల మాట్లాడిన సందర్భంలో విశాల్ కూడా తను ఒకరితో రిలేషన్?లో ఉన్నట్లు చెప్పాడు. పెళ్లి గురించి ఇద్దరి మధ్య మాటలు నడుస్తున్నాయని, అన్నీ అనుకున్నట్లు జరిగితే లవ్ మ్యారేజ్ చేసుకుంటానని విశాల్ మీడియాతో పంచుకున్న విషయాలు విశాల్ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చాయి. వధువు ఎవరనే విషయం, పెళ్లి ఎప్పుడనే విషయాలను అతి త్వరలోనే చెబుతానని విశాల్ మీడియాకు చెప్పడం గమనార్హం. నాలుగు నెలల్లో విశాల్, సాయి ధన్సిక పెళ్లి ఉండొచ్చని, నిశ్చితార్థం మాత్రం త్వరలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. 'రజినీకాంత్' కబాలి సినిమా చూసినవాళ్లకు సాయి ధన్సిక తెలిసే ఉంటుంది. 'కబాలి' సినిమాలో రజినీ కూతురి పాత్రలో ఆమె నటించింది. తెలుగులో 'షికారు' సినిమాతో టాలీవుడ్?కు పరిచయమైంది. 'అంతిమ తీర్పు', 'దక్షిణ' సినిమాల్లో నటించింది. ఇక.. విశాల్ విషయానికొస్తే.. అనీషా అల్లారెడ్డితో ఏప్రిల్ 2019న నిశ్చితార్థం జరిగింది. కారణం విషయంలో స్పష్టత లేదు గానీ నిశ్చితార్థం జరిగిన కొన్ని నెలలకే విశాల్, అనీషా పెళ్లి ప్లాన్?ను రద్దు చేసుకున్నారు.


# కొరడా ఝుళిపించిన హైడ్రా

**హైదరాబాద్ పెన్ పవర్:** కబ్జాదారుల ఆగడాలు శృతిమించుతున్నాయి ఇప్పటిదాకా ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు గురవుతున్నాయి అంటే ప్రైవేట్ స్థలాలు కూడా లేఔట్ సైతం కబ్జా చేసి ప్లాట్ యజమానులను సైతం లోపలికి రానీయకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసిన దౌర్జన్యం ఇది.

బాధితులకు ఓ ఆశా కిరణాల హైడ్రా కనిపించడంతో వారందరూ ఫిర్యాదు చేయడంతో యాక్షన్ లోకి దిగిన హైడ్రా సోమవారం తెల్లవారుజామున భారీ బందోబస్తు మధ్య కబ్జాదారుడి ఆక్రమణ నుంచి హుడా లేఅవుట్ కాపాడారు. ఎప్పుడో 2000 సంవత్సరంలో కూడా అనుమతితో 9.27 ఎకరాల్లో వేసిన హుడా లేఔట్ లో 79 ప్లాట్ ఓనర్స్ ప్లాట్లు కొనుక్కున్నారు ఈ లేఔట్ ను ఎన్ ఎస్ డి ప్రసాద్ అనే వ్యక్తి 2007లో అగ్రికల్చర్ ల్యాండ్ అంటూ రాత్రికి రాత్రి ఫెన్సింగ్ వేసి కబ్జా చేశాడు దీంతో బాధితులు గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అధికారులు కబ్జాలను తొలగించారు

# మహారాష్ట్ర అసెంబ్లీలో అగ్నిప్రమాదం..సెక్యూరిటీ స్కానర్‌లో మంటలు





**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్ర అసెంబ్లీలో అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం (మే19) మధ్యాహ్నం ముంబైలోని మహారాష్ట్ర అసెంబ్లీ( విధాన భవన్ ) సెక్యూరిటీ స్కానర్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సెక్యూరిటీ సిబ్బంది పరుగులు పెట్టారు. ఫైర్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను ఆర్పివేసింది. భద్రతా స్కానింగ్ యంత్రం నుంచి వచ్చిన మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ముంబై ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. విధాన్ భవన్ కాంప్లెక్స్ గ్రౌండ్-ఫ్లోర్ ఎంట్రీ చెకింగ్ రూమ్‌లో మంటలు చెలరేగాయి. మంటల్లో విద్యుత్ వైరింగ్, ఇన్‌స్టాలేషన్లు, స్విచ్‌బోర్డ్ కాలిపోయాయి. అదృష్టవశాత్తూ మంటలు ఈ ప్రాంతానికే పరిమితం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

%సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు సెక్యూరిటీ మిషన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సకాలంలో స్పందించిన అగ్నిమాపకసిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. భవనం నుండి పొగ వెలువడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో త్వరగా వ్యాపించాయి. దీంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే అగ్ని ప్రమాదం చిన్నదేనని ,అసెంబ్లీలోని ఇతర ప్రాంతాలకు

వ్యాపించలేదని అధికారులు ప్రజలకు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఘటన తర్వాత షార్ట్ సర్క్యూట్ కు ఖచ్చితమైన కారణం తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అదనపు భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఫైర్ యాక్సిడెంట్ తో అసెంబ్లీ కార్యక్రమాలకు కొంత అంతరాయం ఏర్పడింది. అయితే వెంటనే తిరిగి షెడ్యూల్ ప్రకారం కొనసాగాయి. అగ్నిమాపక శాఖ వెంటనే స్పందించడం, మంటలను అదుపు చేయడంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఆలస్యం లేకుండా సాధారణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించింది.

# కరోనా కేసులు పెరుగుతున్న దేశాలివే.. టూరిస్టులు జాగ్రత్త..






**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచాన్ని వణికించిన కరోనా మళ్ళీ వ్యాపిస్తున్న సంగతి తెలిసిందే.. సింగపూర్ వంటి దేశాల్లో ఇప్పటికే విస్తృతంగా వ్యాపిస్తోంది కరోనా. సింగపూర్ లో ఈ ఏడాది ఇప్పటికే 14 వేలకు పైగా కరోనా కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇది గత ఏడాది కంటే 28 శాతం అధికమని తెలుస్తోంది. సింగపూర్ సహా..చైనా, హాంగ్ కాంగ్, థాయిలాండ్, సౌత్ ఈస్ట్ ఏసియాలో వేగంగా వ్యాపిస్తోంది కరోనా. ఆయా దేశాల్లో కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. చైనాలో గత సంవత్సరం వేసవి కాలంతో పోల్చితే.. ఈ ఏడాది నమోదవుతున్న కరోనా కేసుల సంఖ్య అధికంగా ఉందని తెలుస్తోంది. ఏప్రిల్ నెలలో జరిగిన సాంగ్ క్రాన్ ఫెస్టివల్ తర్వాత థాయిలాండ్ లో కరోనా వ్యాప్తి పెరిగినట్లు తెలుస్తోంది. కరోనా వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో జనాల్లో లాక్ డౌన్ భయం మళ్ళీ మొదలైంది.. అయితే, కొత్త మ్యుటెంట్ అంత ప్రమాదమేమీ కాదని.. ఇప్పటిదాకా ఈ వైరస్ సోకినవారిలో స్వల్ప అనారోగ్యం మినహా పెద్దగా లక్షణాలేవీ కనిపించలేదని చెబుతున్నారు వైద్యులు.

**ఈ దేశాల్లో వేగంగా వ్యాపిస్తోంది:**

హాంకాంగ్: హాంగ్ కాంగ్ లో కరోనా కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తోంది.. కోవిడ్ టెస్ట్ లో పాజిటివ్ గా నమోదవుతున్నవారి సంఖ్య మార్చిలో 1.7 శాతం ఉండగా.. మే నెలలో ఇది 11.4 శాతం అయ్యిందని తెలిపారు అధికారులు. ఆగస్టు 2024 కంటే ఇది ఎక్కువ అని తెలిపారు. హాంగ్ కాంగ్ లో ఇప్పటిదాకా 81 మందికి తీవ్ర లక్షణాలు కనిపించగా 30 మంది మరణించినట్లు తెలిపారు. వీరిలో ఎక్కువ మందికి ముందుగానే అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిపారు అధికారులు.సింగపూర్: సింగపూర్ లో మే నెలలో కరోనా వ్యాప్తి 28శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 14 వేలకు పైగా కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. కరోనా లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య 30 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. చైనా: చైనాలో కూడా కరోనా కేసులు మళ్ళీ పెరుగుతున్నాయి.. గత వేసవితో పోల్చితే ఈ ఏడాది నమోదవుతున్న కరోనా కేసుల సంఖ్య పెరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ గా నమోదవుతున్న కేసుల సంఖ్య రెట్టింపయ్యిందని తెలిపారు అధికారులు.

**ఆందోళన, భయం అవసరమా:**

ఆయా దేశాల్లో కరోనా వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో మళ్ళీ లాక్ డౌన్ తప్పదా అనే భయం చాలామందిలో మొదలైంది.. వాస్తవానికి ప్రస్తుతం వ్యాపిస్తున్న వేరియంట్ అంత ప్రమాదకరమైనది కాదని చెబుతున్నారు డాక్టర్లు. ముందుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారిపై మాత్రమే తీవ్ర ప్రభావం ఉన్నట్లు తెలిపారు వైద్యులు.

# ట్రంప్ ఇండియాపై కక్షగట్టాడా..? మామిడి పండ్లు రిజెక్ట్, రైతులకు రూ.4 కోట్లు నష్టం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవలి కాలంలో ట్రంప్ చేస్తున్న ప్రకటనలను భారత్ వరుసగా ఖండిస్తూ వస్తోంది. పెద్దన్న పాత్ర పోషిస్తున్న ట్రంప్ ఇండియాపై కూడా తన ఆధిపత్యం కోసం చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. మొదట ఆపరేషన్ సిందూర్ తానే ఆపానన్న ట్రంప్ తర్వాత వెనక్కి తగ్గారు. ఆ తర్వాత భారత్ అమెరికాతో సున్నా సుంకాలతో వ్యాపారానికి అంగీకరించిందంటూ తొందరపాటు ప్రకటనతో మళ్లీ అబాసుపాలయ్యాడు. అయితే ఆ కోసం భారతీయ వ్యాపారులపై ప్రస్తుతం చూపిస్తున్నారా అనే అనుమానాలు పరిస్థితులను చూస్తే కలుగుతోంది. వివరాల్లోకి వెళితే అమెరికా అధికారులు దాదాపు 15 కంటైనర్ల భారత మామిడి పళ్లను రిజెక్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్, సాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటా సహా మరిన్ని విమానాశ్రయాల్లో సరైన డాక్యుమెంట్లు లేవనే కారణాన్ని చూపుతూ పండ్లు నిరాకరణకు గురయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వాటిని వెనక్కి తీసుకెళతారా లేక అమెరికాలోనే వాటిని నాశనం చేయాలా అనే సమస్య తలెత్తింది. మామిడి పళ్ల పాడయ్యే స్వభావంతో పాటు తిరిగి వెనక్కి తెచ్చే ఖర్చులను పరిగణించి చాలా మంది వాటిని అమెరికాలోనే డిస్పోజ్ చేయాలని ఎంచుకున్నారు.

అమెరికా అధికారులు తాజా చర్యలతో ఎగుమతిదారులకు దాదాపు రూ.4 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తేలింది. వాస్తవానికి అమెరికాకు పంపించే మామిడి పండ్లకు ముందుగా యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ గుర్తింపు పొందిన ఫెసిలిటీలో ఇరేడియేషన్ ప్రక్రియ నిర్వహిస్తారు. దీని ద్వారా సూక్ష్మజీవులను తొలగించటంతో పాటు పండ్ల నాణ్యతను మెరుగుపరచి, ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు వీలు కల్పించబడతాయి. అయితే వీటిని యూఎస్ అధికారి ఇస్తుంటారు. కానీ వీటి జారీలో తప్పిదాలు జరిగాయంటూ అమెరికా ఎయిర్ పోర్టుల్లో పండ్లు రిజెక్ట్ చేయబడ్డాయి. ముంబై చుట్టుపక్క ప్రాంతాల నుంచి ఎగుమతైన పండ్లు ప్రస్తుతం తిరస్కరణకు గురయ్యాయని తేలింది. వీటిపై ఎగుమతిదారులను ప్రశ్నించగా.. తాము అమెరికా గుర్తింపు పొందిన కేంద్రానికి పంపామని, వారి అధికారులు ఇచ్చిన ధృవీకరణను వారే అంగీకరించటం లేదని పేర్కొన్నాడు. అమెరికా అధికారి నుంచి క్లియరెన్స్ రాకుండా ముంబై ఎయిర్ పోర్టులో వాటిని లోడింగ్ కూడా చేయరని, ఇదంతా చూస్తుంటే కావాలనే తిరస్కరించినట్లు కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు సైతం దీనిపై కామెంట్ చేసేందుకు ముందుకు రాకపోవటంతో ఎగుమతిదారులు అయోమయంలో ఉన్నారు. ప్రస్తుతం అమెరికా చర్యలతో తమకు కోట్లలో నష్టం వచ్చిందని వారు వాపోతున్నారు.

# అప్పులు ఇస్తాం... ఐఎంఎఫ్ కండిషన్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు జరపడంతో, భారత్%-%పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థపాకిస్తాన్‌పై కొత్త ఆర్థిక షరతులను విధించి, ఆ దేశ ఆర్థిక విధానాలపై తీవ్ర దృష్టి సారించింది. మొత్తం 50 షరతులతో, ఐఎంఎఫ్ కఠినమైన ఆర్థిక సంస్కరణ షరతులు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఒత్తిడిలోకి నెట్టాయి. ఈకొత్త షరతులు, పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ పెరుగుదల, ఆర్థిక అస్థిరతల నడుమ వచ్చాయి. దీనితో ఆ దేశం ఆర్థిక సంక్షోభం మరింత లోతవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐఎంఎఫ్ ఇటీవల పాకిస్తాన్‌కు 7బిలియన్ డాలర్ల ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద 1.023 బిలియన్ డాలర్లు రెండవ విడతను విడుదల చేసింది. అయితే ఈ నిధులతో పాటు 11 కొత్త షరతులను విధించింది. దీంతో మొత్తం షరతుల సంఖ్య 50కి చేరింది. ఈ షరతులు పాకిస్తాన్ ఆర్థిక విధానాలను కఠినంగా నియంత్రించడమే కాకుండా, దేశ బడ్జెట్, పన్ను సంస్కరణలు, మరియు రక్షణ ఖర్చులపై ప్రభావం చూపుతాయి. %×వీఖీ% సిబ్బంది నివేదికలో,

భారత్%-%పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఈ సంస్కరణ లక్ష్యాలను ప్రమాదంలోకి నెట్టవచ్చని హెచ్చరించింది, ఇది పాకిస్తాన్ ఆర్థిక స్థిరత్వానికి కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది.పాకిస్తాన్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి రక్షణ

బడ్జెట్‌ను రూ.2.414 ట్రిలియన్లుగా నిర్ణయించింది. ఇది గత సంవత్సరం కంటే 12% (రూ.252 బిలియన్లు) అధికం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్%-%పాక్ ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, పాకిస్తాన్ ప్రభుత్వం

రక్షణ బడ్జెట్‌ను రూ.2.5 ట్రిలియన్లకుపైగా పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది 18% పెరుగుదలను సూచిస్తుంది. ఈ రక్షణ ఖర్చుల పెరుగుదల %×వీఖీ% ఆర్థిక సంస్కరణ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ఇది ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.2026 బడ్జెట్ ఆమోదం: జూన్ 2025 నాటికి, పాకిస్తాన్ పార్లమెంట్ రూ.17.6 ట్రిలియన్ల బడ్జెట్‌ను, %×వీఖీ% లక్ష్యాలకు అనుగుణంగా ఆమోదించాలి.

ఈ బడ్జెట్ 1.6% ఎఈ్క ప్రాథమిక బడ్జెట్ సర్ఫస్‌ను సాధించాలి. దీనికి రూ.2 ట్రిలియన్ల అదనపు ఆదాయం అవసరం: జూన్ 2025 నాటికి, నాలుగు రాష్ట్రాలు కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలను అమలు

చేయాలి. దీనికోసం రిజిస్ట్రేషన్, పన్ను వసూలు, ప్రచార కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ చర్య వ్యవసాయరంగంలో పన్ను వసూళ్లను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇది చారిత్రాత్మకంగా పన్ను ఆదాయంలో తక్కువ వాటాను కలిగి ఉంది.: ఫిబ్రవరి 15, 2026 నాటికి గ్యాస్ చార్జీలను సవరించాలి, మే 2026 నాటికి ఈ ఆర్డినెన్స్‌ను శాశ్వత చట్టంగా మార్చాలి. ఇది ఇంధన రంగంలో సబ్సిడీలను తగ్గించి, ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

విద్యుత్ సర్చార్జ్: విద్యుత్ బిల్లులపై అధిక రుణ సేవా సర్చార్జ్‌లను విధించాలి, దీనితో విద్యుత్ రంగంలో సర్క్యులర్ డెట్‌ను తగ్గించేందుకు ప్రయత్నించాలి.ఐఎంఎఫ్ మరియు ప్రపంచ బ్యాంక్ పాకిస్తాన్ యొక్క ఇంధన విధానాలను సర్క్యులర్ డెట్‌కు ప్రధాన కారణంగా గుర్తించాయి.

ఇతర సంస్కరణలు ప్రత్యేక జోన్ రాయితీల తొలగింపు: 2035 నాటికి స్పెషల్ టెక్నాలజీ జోన్‌లు, ఇండస్ట్రియల్ పార్క్‌లకు ఇచ్చే రాయితీలను పూర్తిగా తొలగించాలి, జూలై 2025 నాటికి, ఐదు సంవత్సరాలలోపు వాడిన కార్ల దిగుమతిని అనుమతించే చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పించాలి, ఇది ప్రస్తుత మూడు సంవత్సరాల పరిమితిని సడలించడం ద్వారా వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందిస్తుంది.గవర్నెన్స్ సంస్కరణలు: IMF గవర్నెన్స్ డయాగ్నొస్టిక్ అసెస్‌మెంట్ ఆధారంగా, అవినీతి బహిర్గతాలను గుర్తించి, సంస్కరణల కోసం ఒక గవర్నెన్స్ యాక్షన్ ప్లాన్‌ను ప్రచురించాలి. అదనంగా, 2027 తర్వాత ఆర్థిక

రంగ నియంత్రణ కోసం ఒక ప్రణాళిక రూపొందించి, 2028 నుంచి సంస్థాగత వాతావరణాన్ని బలోపేతం చేయాలి.

రక్షణ ఖర్చులు, ఆర్థిక అస్థిరత

పాకిస్తాన్ %+ఞూ% కేవలం 236 బిలియన్ డాలర్లు కాగా, రక్షణ రంగానికి 7 బిలియన్ డాలర్లకుపైఆ కేటాయించడం ఆర్థిక సంక్షోభాన్ని మరింత పెంచుతోంది. ఐఎంఎఫ్ నిధులు ఆర్థిక స్థిరత్వం కోసం ఉద్దేశించినప్పటికీ, వీటిని రక్షణ ఖర్చులకు మళ్లించే అవకాశం ఉందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. భారత్, %×వీఖీ% బోర్డ్ సమావేశంలో ఈ నిధుల విడుదలకు వ్యతిరేకంగా ఓటు వేయకుండా నిష్క్రియంగా ఉండటం, పాకిస్తాన్ గత రికార్డు, ఉగ్రవాదానికి నిధుల సాధ్యతపై ఆందోళనలను వ్యక్తం చేసిందిపాకిస్తాన్ వేగంగా పెరుగుతున్న జనాభా విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది, దీనితో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీల తొలగింపు, పన్ను వసూళ్ల పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజలలో అసంతృప్తిని కలిగించే అవకాశం ఉంది. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే, IMF నిధుల విడుదల ఆగిపోవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక పతనం అంచులకు చేరుకునే ప్రమాదం ఉంది.మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది మరణించిన ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగింది. ఈ దాడుల తర్వాత, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, IMF నిధులు పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు పరోక్షంగా సహాయపడతాయని హెచ్చరించారు. IMF సిబ్బ %-% భారత్%-%పాకిస్తాన్ ఉద్రిక్తతలు ఆర్థిక సంస్కరణలను దెబ్బతీస్తాయని, ఈ ఉద్రిక్తతలు కొనసాగితే పాకిస్తాన్ ఆర్థిక లక్ష్యాలు ప్రమాదంలో పడతాయని తన నివేదికలో పేర్కొంది.ఐఎంఎఫ్ నిధులు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, 2025 చివరి నాటికి 2.1% %+ఞూ% లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడుతున్నాయి. అయితే, కొత్త షరతులు, ముఖ్యంగా ఇంధన సబ్సిడీలతొలగింపు, పన్ను పెంపు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, ప్రజల జీవన వ్యయాన్ని పెంచుతాయి. ఈ షరతులను అమలు చేయడంలో విఫలమైతే, %×వీఖీ% నిధులు నిలిపివేయబడవచ్చు, దీనితో పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం

# సిద్దిపేటలో కలకలం: ఒకే కుటుంబంలో ఐదుగురు అదృశ్యం!

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట పట్టణంలో ఒక సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఖాదర్‌పుర వీధిలో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు అదృశ్యం కావడం స్థానికంగా ఆందోళనకు కారణమైంది. శనివారం ఉదయం నుంచి వారు కనిపించకపోవడంతో బంధువులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వివరాల్లోకి వెళితే, ఖాదర్‌పురలో నివాసం ఉంటున్న బాలకిషన్, ఆయన తండ్రి జనార్దన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీష శనివారం నుంచి కనిపించడం లేదు. వారు తమ సెల్‌ఫోన్లను కూడా ఇంట్లోనే వదిలి వెళ్లడం గమనార్హం. మొదట బంధువులు, చుట్టుపక్కల వారు ఏద్దైనా ఊరికి వెళ్లి ఉంటారని భావించారు. అయితే, రెండు రోజులు గడిచినా వారి నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**అప్పుల భారం వల్లేనా?**

బాలకిషన్‌కు కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, అప్పులు కూడా ఉన్నాయని బంధువులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు రావాల్సిన డబ్బులు చేతికి అందకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నానని, అందుకే ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు బాలకిషన్ ఒక లేఖ రాసిపెట్టారని వారు పోలీసులకు తెలిపారు. ఈ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అదృశ్యమైన వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఏసీపీ మధు మీడియాకు తెలిపారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన భక్తులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**త్రిలింగ క్షేత్రం, త్రివేణి సంగమ తీరానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి పుష్కరాల్లో ఐదవ రోజు సోమవారం ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్త జనం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. శనివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైన ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాల రాకపోకలు సాగాయి.

**సైకత లింగాలు...**

సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకని భక్తులు త్రివేణి సంగమ తీరాన పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తున్నారు. సైకత లింగాలను తయారు చేసుకున్న భక్తులు శివ నామస్మరణలో చేస్తూ భక్తిని చాటుకుంటున్నారు. నది తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించిన తరువాత నదీ తీరంలోనే సైకత లింగాలను తయారు చేసి శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటిస్తారు. అనంతరం త్రివేణి సంగమాన్ని పూజించి దీపారాధన చేసి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆ తరువాత సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకుంటున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న త్రివేణి సంగమ తీరం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది.

**మొంటెల వాయినం...**

లపుష్కరుడు సంచరించే వేళ ముత్తయిదులు మొంటెల వాయినం మొక్కులు తీర్చుకుంటున్నారు. సుభాషిణీలకు సాంప్రదాయ బద్ధమైన ఆచారంలో భాగంగా మొంటెల వాయినాలు ఇస్తూ దీర్ఘ సుమంగలిగా ఉండేలా దీవెనలు అందుకుంటున్నారు.

**ఏరియల్ సర్వే...**

త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. గగనంలో సంచరిస్తూ నది తీరం, వాహనాలు రాకపోకలతో పాటు ఏర్పాట్లు తదితర సేవలను పర్యవేక్షించారు.

## చేపల చెరువుల వాటాలపై ఘర్షణ

ఏలూరుకైకలూరు మండలం చటకాయ గ్రామంలో చేపల చెరువుల వాటాల విషయమై ఘర్షణ చెలరేగింది. గతంలో చేతబడి చేశారని నేపంతో కొంతమంది చాపల చెరువుల వాటాలు తీసివేయడంతో వివాదం మొదలయింది. ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. కొల్లేరు కట్టడి గ్రామం కావడంతో గ్రామ పెద్దలు హవా సాగుతుంది. గ్రామ పెద్దలు పెద్ద రాయుడు తీర్పు ఇవ్వడంతో గ్రామ సర్పంచ్ పై దాడి జరిగింది. ఇరువర్గాలు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 43**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**




**హైదరాబాద్ పెన్ పవర్ :**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత,ఆర్డీఓలు మధు సుధన్,జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మహిళ వేలును కొరికివేసిన చీటీ నిర్వహకుడు

**హైదరాబాద్ పెన్ పవర్:**మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చీటీ నిర్వహకుడు ఒక మహిళ చూపుడు వేలు కొరికివేసాడు. దాంతో మహిళ వేలు ఊడి కిందపడ్డాది. ఆ వేలు పట్టుకుని బాధితురాలు ఆస్పత్రికి పరుగులు తీసింది. వైద్యులు వేలును అతికించలేమని చెప్పారు. హైదరాబాద్ మధురానగర్ లో ఘటన జరిగింది. పోలీసులు నిందితుడు హేమంత్ ను అరెస్ట్ చేసాడు.

## భయాందోళనలో కళారంగ్ కాలనీ వాసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ సమీర్ ను బోయిగూడలో ని కళారంగ్ కాలనీలో విజయనగరం పోలీసులు. 16 వ తేదీన అరెస్ట్ చేసారు. సమీర్ అక్కడ తల్లి సబెరా, చెల్లి అలియా తో కలసి ఉంటున్నాడు. సమీర్ ఇంటిపక్క ఉన్న బస్తివాసులు భయాందోళనలో వున్నారు. ఎప్పుడూ తమతో గొడవలు పడేవారు అంటూ బస్తివాసులు తెలిపారు. వెంటనే వారిని ఇక్కడి నుంచి ఖాళీ చేయించాలంటే బస్తివాసుల డిమాండ్. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో బాంబు పెట్టేందుకు చూశారంటూ పోలీసులు తెలిపారని బస్తివాసులు చెప్పారు.

ఎప్పుడు ఓల్డ్ సిటీకి చెందిన పలు బ్యాచులతో రూమ్లో సమావేశం అయ్యేవారు అని అన్నారు.

### ఒకే దేశం ఒకే ఎన్నిక అసాధ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ వైఖరి అవలంబిస్తుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అసాధ్యం.... రాజుల పరిపాలన దిశగా బీజేపీ అడుగులేస్తోంది. పహల్గం ఉగ్రదాడి విషయం లో బీజేపీ విధానం తానే పాలక వర్గం తానే ప్రతిపక్షం తీరును గా వ్యవహారిస్తుంది. ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే ఎయిమ్స్ ను స్థానిక కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని అన్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ నేతలపై దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో ప్రజా సమస్యల పై మాట్లాడిన నాయకుడు పోగుల సతీష్ పై టీపీసీసీ మెంబర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేయి చేసుకోవడం తో గందరగోళం ఏర్పడింది. ప్రజా సమస్యలు అడిగిన వారిపై చేయి చేసుకోవడం ఏంటని స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. .

## డ్రగ్స్ పై ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

**మహబూబాబాద్: పెన్ పవర్:**మరిపెడ మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రభాకర్ గౌడ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలపై వినూత్నంగా ప్రచారం చేపట్టాడు.మత్తు పదార్థాలను అతి చిన్న వయసులో వినియోగిస్తూ తమ విలువైన జీవితాలను విద్యార్థులు చిదిమి వేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.మత్తు పదార్థాలను వినియోగించి తల్లి తండ్రులకు గర్భ శోకం మిగిల్చకూడదని మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించినట్టు ఆయన పేర్కొన్నాడు.

# ప్రజావాణి సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత చర్యలు చేపట్టాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.

ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత క్షేత్రం కాళేశ్వరం... మంత్రి సంజయ్.

**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోపుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ....కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ. 35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్నిఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు.

సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

# శరణార్థులకు భారత్ లో ఆశ్రయం ఉండదు

**హైదరాబాద్ పెన్ పవర్:**

శరణార్థులకు భారత్‌లో ఆశ్రయం ఇవ్వలేమంటూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది.. భారత్ ధర్మశాల కాదు.. వివిధ దేశాల శరణార్థులకు భారత్ ఆశ్రయం ఇవ్వలేదు.. తక్షణం శరణార్థులు దేశాన్ని వీడాలి అంటూ.. సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.. ఈ మేరకు శ్రీలంక శరణార్థులు వేసిన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసింది.. భారతదేశం ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వగల ధర్మశాల కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. శ్రీలంక తమిళ జాతీయుడి నిర్బంధంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. భారతదేశం ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వాలా? మనం 140 కోట్ల మందితో ఇబ్బంది పడుతున్నాము. ఇది మనం అన్ని ప్రాంతాల నుండి వచ్చే విదేశీయులకు వినోదం అందించగల ధర్మశాల కాదు” అని ధర్మాసనం అధ్యక్షత వహించిన జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారుయుఎపిఎ కేసులో విధించిన 7 సంవత్సరాల జైలు శిక్ష ముగిసిన వెంటనే పిటిషనర్ వెంటనే భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించిన మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారిస్తోంది. పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం ముందు మాట్లాడుతూ.. అతను శ్రీలంక తమిళుడని, వీసాపై ఇక్కడికి వచ్చాడని, తన స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు. పిటిషనర్ దాదాపు మూడు సంవత్సరాలుగా ఎటువంటి బహిష్కరణ ప్రక్రియ లేకుండా నిర్బంధంలో ఉన్నారని ఆయన తెలిపారు. “ఇక్కడ స్థిరపడటానికి మీకు ఏ హక్కు ఉంది?” అని జస్టిస్ దత్తా ప్రశ్నించారు. పిటిషనర్ ఒక శరణార్థి అని, అతని భార్య, పిల్లలు భారతదేశంలో స్థిరపడ్డారని న్యాయవాది పునరుద్ఘాటించారు.

చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన విధానం ప్రకారం పిటిషనర్ స్వేచ్ఛను హరించడం జరిగిందని, ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని జస్టిస్ దత్తా అన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం భారతదేశంలో స్థిరపడే ప్రాథమిక హక్కు పౌరులకు మాత్రమే అందుబాటులో ఉందని జస్టిస్ దత్తా తెలిపారు. పిటిషనర్ తన దేశంలో ప్రాణాలకు ముప్పు ఎదుర్కొంటున్నాడని న్యాయవాది చెప్పినప్పుడు, జస్టిస్ దత్తా స్పందిస్తూ “వేరే దేశానికి వెళ్లిపో” అని అన్నారు. ఇటీవల, రోహింగ్యా శరణార్థుల బహిష్కరణలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.